



# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 04 / సంచిక : 12 / జూలై - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## సమర్థమైన న్యూరో చికిత్సలకు... సౌకర్య వంతమైన హాస్పిటల్



- రాష్ట్రంలో ఎక్కడాలేని న్యూరో ఎండోస్కోపి శస్త్రచికిత్స నారాయణలోనే లభ్యం
- అత్యంత విలువైన ఆధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్య నిపుణులు



**కొంత సేపు పనిచేయగానే శరీరం నిస్సత్తువుగా అనిపించడం, కాళ్లలో ఓ మోస్తరు ప్రకంపనలు... చిన్నపాటి బరువులు ఎతినా... చేతులు లాగడం శరీరమంతా బలహీనంగా అయినట్లు అనిపించడం... ఎందుకు ఇలా...? ఏమైంది...? అనే ప్రశ్నలకు సమాధానమే...**

నరాల పటుత్వం కోల్పోవడం, నరాల వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం, అంటుంటారు. నరముల వ్యవస్థ శరీరంలో తల నుండి పాదాల వరకు విస్తరించి శరీర అవయవాల కండరాలకు, కణజాలాలకు చేరి ఆయా బాగాల పనితీరును నియంత్రిస్తూ వుంటాయి. రక్తాన్ని గుండె నుండి వివిధ అవయవాల కణజాలాలకు చేర్చుతూ... మనిషి దృడంగా జీవించేందుకు, రక్తనాళాల రూపంలోని నరముల వ్యవస్థ ఉపకరిస్తుంది. వ్యక్తి జీవన విధానానికి కీలకమైన ఈ వ్యవస్థ పట్టుతప్పితే మానసిక, శారీరక సమస్యలు (పక్షవాతం, మానసిక వ్యాధులు మొ॥) తలెత్తుతాయి. మరి ఈ సమస్యల నివారణకు తక్షణ వైద్య చికిత్సలకు అందుబాటులోనిది నారాయణ హాస్పిటల్. అందుకే ఈ సమస్యల నివారణపై దృష్టిపెడదాం. అనుభవం ఆధునికత సేవలను ఆశ్రయిద్దాం.

### 2006 నుండే ప్రారంభమైన న్యూరోసర్జరి విభాగం

నారాయణ హాస్పిటల్‌లోని న్యూరోసర్జరీ విభాగము 2006వ సంవత్సరములో ప్రారంభించ బడినది. అప్పటి నుంచి అంచెలం చెలుగా ఎదిగి ప్రస్తుతం 6మంది న్యూరోసర్జన్లు, ముగ్గురు పోస్ట్ గ్రాడ్యుయేట్ నిపుణులతో నెలకు 100 శస్త్రచికిత్సలు మరియు సుమారు 400 మంది రోగులకు న్యూరో ఐ.సి.యు. వార్డులలో చికిత్సలందిస్తున్నారు. ఈ సర్జరీ విభాగం నందు సుమారు ఆరు కోట్ల విలువైన అధునికమైన రెండు శస్త్రచికిత్స గదులతో పాటుగా 30 పడకల న్యూరో ఐసియు, 50 పడకల వార్డు అందుబాటులో ఉన్నవి. ఈ విభాగంనందు ఉత్తమ ప్రమాణాలు గల న్యూరో ఎండోస్కోపి, న్యూరోనావిగేషన్, ఇంట్రా ఆపరేటివ్ అల్ట్రాసౌండ్, న్యూరో మానిటరింగ్, అత్యంత ఖరీదైన రెండు మైక్రోస్కోప్‌లు, క్యూసా మెషిన్లు కూడా కలవు.

న్యూరో ఎండోస్కోపి శస్త్రచికిత్స మన ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ హాస్పిటల్ నందు మాత్రమే జరుగు చున్నది. దీని ప్రత్యేకత ఏమిటంటే కేవలం 3 సె.మీల గాటుతో బ్రెయిన్ ఆపరేషన్‌లు, వెన్నుపూస ఆపరే షన్‌లు చేయవచ్చును. దీని వలన పేషంట్‌కు నొప్పి తక్కువగా ఉండుట, త్వరగా కోలుకొనుట, ఇతర కాంప్లికేషన్స్ అతి తక్కువగా ఉండుట వలన ఇది అత్యంత ప్రజాదరణ పొందినది. ఈ ప్రక్రియ లో ఆపరేషన్ చేయుటకు కార్పొరేట్ హాస్పిటల్స్ నందు సుమారు మూడు నుంచి ఐదు లక్షల వరకూ ఖర్చు అవుతుంది. నారాయణ హాస్పిటల్స్ నందు డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచితంగాను, కార్డు లేని వారికి కేవలం అతి తక్కువ ఖర్చుతో ఈ ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఈ వైద్య సేవలను ప్రముఖ న్యూరో నిపుణులైన డా॥ జి. విద్యాసాగర్ గారి ఆధ్వర్యంలో జరుగుతాయి. గత పది సంవత్స రాలుగా విదేశాలైన జర్మనీ, ఫ్రాన్స్ దేశాలందు శిక్షణ పొంది, న్యూరో ఎండో స్కోపి ద్వారా విజయవంతంగా అనేక ఆపరేషన్‌లు పూర్తి చేశారు. ఇప్పటి వరకూ ఈ ప్రక్రియ ద్వారా సుమారుగా నాలుగు వేల వెన్ను పూస శస్త్రచికిత్సలు, రెండు వేల మెదడు శస్త్రచికిత్సలు, మూడు వేల వరకూ చిన్నపిల్లల మెదడు శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేసియున్నారు. ఈ మధ్యనే మూడు నెలల పసికందుకు హైడ్రోసెఫలస్ వ్యాధికి విజయవంతంగా శస్త్రచికిత్స చేసి బిడ్డను రక్షించడం జరిగినది. ఈ విషయం అన్ని దినపత్రికలలో ప్రచురించబడినది.

న్యూరో నావిగేషన్ పద్ధతి ద్వారా బ్రెయిన్‌లోని ట్యూమర్‌లను ఖచ్చితంగా గుర్తించి అతి తక్కువ కాంప్లికేషన్స్‌తో ఆపరేషన్ చేయుటకు వీలగును. ఇంట్రాఆపరేటివ్ అల్ట్రాసౌండ్ ద్వారా ఆపరేషన్ చేయు సమయమున మెదడులో గడ్డలు ఎక్కడ ఉన్నవని తెలుసుకొని తీయుటకు వీలగును. క్యూసా మెషిన్ ద్వారా మెదడులోని గడ్డలను మెదడులోని ఇతర భాగాలకు దెబ్బతినకుండా తీయుటకు వీలగును. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ ప్రక్రియ ద్వారా ఆపరేషన్ జరుగు సమయమున నిరంతరం బ్రెయిన్ యాక్టివిటీని, వెన్నుపూస యాక్టివిటీని పరీక్షించ వచ్చును. ఇన్ని అధునాతన సదుపా యాలున్న న్యూరోసర్జరీ విభాగం మరి ఏ ఇతర వైద్య కళాశాలలో గానీ, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో గానీ అందుబాటులో లేదని ఘంటా పథంగా చెప్పవచ్చు. పై చెప్పిన పరికరముల సహాయంతో ఇంట్రా వెంట్రిక్యూలర్ సమస్యలు, బ్రెయిన్ ట్యూమర్స్, అన్యూరిజమ్స్, వెన్ను పూసలోని డిస్క్ సమస్యలు, వెన్ను పూసలోని ట్యూమర్స్, తల దెబ్బ శస్త్రచికిత్సలు, వెన్నుపూస ఫ్రాక్చర్స్, వెన్నుపూస తొలగిపోవుట చికిత్సలు చేయవచ్చును. గత ఆరు నెలలుగా డా॥ సాయికిరణ్ గారు నారాయణ హాస్పిటల్స్ నందు క్లిష్టమైన అన్యూరిజం ఆపరేషన్లు, బ్రెయిన్ ట్యూమర్స్ ఆపరేషన్‌లు, స్పైనల్ ఫ్యూషన్ ప్రొసీజర్స్ మొదలగు శస్త్రచికిత్సలను విజయ వంతంగా పూర్తి చేశారు.

డా॥ అమిత్ అగర్వాల్ గారి ఆధ్వర్యంలోని న్యూరోసర్జరీ విభాగం రీసెర్చ్ మరియు చికిత్సల పరంగా ఎంతో పురోగతిని సాధించింది. ఈ విభాగానికి అనుబంధంగా, వెన్ను దన్నుగా డా॥ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో అత్యంత అధునాత నమైన ఎమర్జెన్సీ విభాగం 24×7 పనిచేయుచున్నది.

మహానగరాలకే పరిమితమైన ఆధునిక వైద్యసేవలను సాధారణ ఖర్చుతో ప్రజలకు అందుబాటులో వుంచుతుంది నారాయణ హాస్పిటల్ లోని న్యూరో సర్జరీ విభాగం. ఇన్ని సదుపాయాలున్న న్యూరోసర్జరీ విభాగం ప్రజల ప్రాణాలను కాపాడు టలో అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ పరిసర ప్రాంత ప్రజలు తల గాయాలకు, వెన్నుపూస గాయాల కు, బ్రెయిన్ ట్యూమర్స్‌కు, డిస్క్ ప్రాబ్లమ్స్‌కు చెన్నై వంటి మహానగ రాలకు వెళ్లకుండా అక్కడి కంటే మెరుగైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పొంద వచ్చును.


2వ పేజీలో... జీవన విధానంలో మార్పులే ఒత్తిడి తగ్గించే మార్గాలు

3వ పేజీలో... ఖ్యాతిని పెంచిన ఎండోస్కోపి వైద్యం

4వ పేజీలో... ప్రొస్టేట్ తీవ్రతను తగ్గించండి

5వ పేజీలో... స్పందన ప్రశ్న సమాధానం

6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం

# జీవన విధానంలో మార్పులే ఒత్తిడి తగ్గించే మార్గాలు



- వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం
- మెదడు వ్యాధులపై అవగాహన నింపిన వైద్యనిపుణులు

జూలై 22వతేది శనివారం వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా నారాయణ హాస్పిటల్ లో జర్నలిస్టులకు, గ్రామీణ వైద్యులకు ఆధునిక పరీక్షలతో కూడిన బ్రెయిన్ హెల్త్ చెకప్ ఉచితంగా చేయడం జరిగింది.

ఈ శిబిరంలో అవసరాన్నిబట్టి బ్లడ్‌షుగర్, X-Ray, E.E.G, E.N.M.G, N.C.S వంటి పరీక్షలు చేసి న్యూరాలజిస్టులచే సలహాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఒత్తిడి వలన అనేక రకాల రుగ్మతలు వ్యాప్తి చెందుతున్నాయి, అందులో ముఖ్యమైనవి గుండె మరియు మెదడు. వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, తరచూ ఒత్తిడికి గురిఅయ్యే జర్నలిస్టులకు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యులకు ఈ బ్రెయిన్ హెల్త్ చెకప్‌ని ఉచితంగా చేయాలని నిర్ణయించామన్నారు.

ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ న్యూరాలజి ప్రొఫెసర్ డా॥ సంపత్ కుమార్ మాట్లాడుతూ హార్ట్‌స్ట్రోక్ వస్తే నిండు జీవితం బలిఅవుతుందని, అదే బ్రెయిన్ స్ట్రోక్ వస్తే నిండు కుటుంబం వీధిపాలు అవుతుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో సమాచార సారధులైన జర్నలిస్టులకు, గ్రామీణ ప్రజల ఆరోగ్యం గురించి పరితపించే గ్రామీణ వైద్యులకు వరల్డ్ బ్రెయిన్ డే నాడు అత్యంత కీలకమైన ఈ రెండు వర్గాలకు బ్రెయిన్ హెల్త్ చెకప్ ద్వారా వారి యొక్క మెదడు ఆరోగ్యాన్ని పరిరక్షించి తద్వారా మెదడు ఆరోగ్యం యొక్క ఆవశ్యకతను వీరి ద్వారా సమాజానికి తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మెదడు సంబంధిత వ్యాపించే వ్యాధులు, వాటి యొక్క తీవ్రత మరియు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలుపుతూ, ముఖ్యంగా పక్షవాతం వచ్చిన రోగికి తక్షణం వైద్య సేవలు ఎలా అందించాలి, "సమయం" యొక్క విలువ గురించి డా॥ సంపత్ కుమార్ వివరించారు.

నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ విజయ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ జర్నలిస్టుల కోరిక మేరకు ఈ బ్రెయిన్ హెల్త్ చెకప్‌ను సోమవారం (24/07/2017) కూడా అందుబాటులో వుంచినట్లు తెలిపారు.

T.N.C.P జిల్లా అధ్యక్షుడు రత్నం గారు, PMP జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్, సత్తార్ గార్లు, RMP జిల్లా అధ్యక్షుడు రవీంద్ర గారు, C.P.W.A జిల్లా అధ్యక్షుడు సిరాజ్ గార్ల ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు మరియు జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం జరిగింది.

హెల్త్ చెకప్ చేయించుకు పాత్రికేయులు, గ్రామీణ వైద్యు తమ సంతృప్తిని వ్యక్తపరస ఆర్థికంగా ఎంతో ఖర్చుతో కూడి ఈ ప్యాకేజిని ఉచితం అందించడం ద్వారా మెద ఆరోగ్యానికి నారాయణ హాస్పిట వారు చూపిన చొరవ ఎం అభినందనీయం అన్నారు. సందర్భంగా వారు ఇన్‌ఛా మెడికల్ సూపరింటెండెంట్ డ శ్రీరాంసతీష్ గారిని, న్యూరాల ప్రొఫెసర్ డా॥ సంపత్ కుమ గారిని, సీఈవో డా॥ విజ మోహన్ రెడ్డి గారిని శాలువాల సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఏజీ భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హె సత్యనారాయణలు పర్యవేక్ష చారు.

## పి.ఎం.పి. సభ్యుల సంతోషం నారాయణ వైద్యులకు ఆత్మీయ సన్మానం

డాక్టర్స్ డే సందర్భంగా ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పి.యం.పి) వారి ఆధ్వర్యంలో నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ నందు పి.యం.పి సభ్యులు ఆత్మీయ సన్మానం చేశారు. స్వచ్ఛంద సంస్థల జిల్లా అధ్యక్షుడు శ్రీ ఇ.వి.ఎస్. నాయుడు గారు కూడా పై సన్మానంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారు మాట్లాడుతూ భారతరత్న డా॥ బి.సి రాయ్ జన్మదినం రోజున "డాక్టర్స్ డే" జరుగుతుందని, వైద్యులందరికి డా॥ బి.సి రాయ్ ఆదర్శప్రాయుడని అనితరసాధ్యమైన సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమై, రాజకీయాల్లో అడుగుపెట్టి ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన సేవా తత్పరుడని పేర్కొంటు, తాను చనిపోయే రోజు కూడా రోగులకు వైద్య సేవలు అందించిన గొప్ప మనవతా వాది అని కొనియాడారు. నారాయణ



మెడికల్ కాలేజి కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ మాట్లాడుతూ పి.యం.పి సభ్యులు ప్రతి సంవత్సరం డాక్టర్స్ దే సందర్భంగా వైద్యులను సన్మానించడం గొప్ప విషయమని డా॥ బి.సి రాయ్ ఆదర్శాలకు అనుగుణంగా వైద్యులందరూ పనిచేయాలని అన్నారు.

నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారిని, కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ పోతుల నరసింహారెడ్డి, సీఈవో డా॥ చెన్నారెడ్డి విజయ మోహన్‌రెడ్డి తదితరులను పి.యం.పి సభ్యులు సన్మానించారు. పి.యం.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రసాద్, మోహన్, శ్రీను, రమణారెడ్డి, వీరయ్య, రామదాసు, శేషయ్య, రమణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం ప్రజలు అందుకున్న ఉచితవైద్యం



నారాయణ హాస్పిటల్ నందు సూపర్‌స్పెషాలిటీ సేవలు ప్రారంభించి 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగష్టు నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు (కార్డియాలజి, న్యూరాలజి, న్యూరో సర్జరి, యూరాలజి, నెఫ్రాలజి గ్యాస్ట్రో ఎంటరాలజి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి ఎండోక్రైనాలజిలైన) సూపర్ స్పెషాలిటి విభాగాలలో ప్రత్యేకమైన వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

ఈ శిబిరంలో అవుట్ పేషంట్లుగా పరీక్షలు చేయించుకున్ వారికి రాయితీ కల్పించనట్లు, పైన పేర్కొనబడిన విభాగాలలోని ప్రముఖ డాక్టర్లచే ఉచిత వైద్యసేవలు అందించినట్లు, ఇన్ పేషంట్‌గా బెడ్ పై చేరినవారికి ఉచిత కన్సల్టేషన్, ఉచిత అడ్మిషన్ బెడ్‌ఛార్జీలు కూడా ఉచితంగాను, అవసరమయిన పరీక్షలన్నీ ఉచితంగా అందించినట్లు CT మరియు MRI లాంటి ప్రత్యేకమైన పరీక్షలపై 50% రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు.

కావున నెల్లూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ తెలిపారు. ఇలాంటి విలువైన సేవలు ఉచితంగా అందించి అందరికి అందుబాటులో ఆధునిక వైద్యం అందించడమే నారాయణ హాస్పిటల్ ధ్యేయమని సీఈవో డా॥ విజయమోహన్‌రెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సతీష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖ్యాతి పెంచిన న్యూరో ఎండోస్కోపి వైద్యం
# కుదుట పడిన మూడు నెలల శిశువు ఆరోగ్యం

శస్త్ర విజయం
- నారాయణ వైద్యుల ఘనత




- అన్ని రకముల న్యూరో సమస్యలకు అందిస్తున్న ప్రత్యేక వైద్యం
- న్యూరో ఎండోస్కోపి సర్జన్ డాక్టర్ విద్యాసాగర్ ప్రాభవం
- నిర్ణీత ప్రాంతాలలోనే కొనసాగే వైద్యం
- లక్షలు వెచ్చించాల్సిన చికిత్సకు - ఉచితంగా సేవలందిస్తున్న వైనం

నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం క్రిష్ణాపట్నం కు చెందిన భార్గవి(18), భర్త పరుచూరి వెంకటేశ్వర్లు రోజూవారి కూలి. ఈ దంపతులకు మూడు నెలల క్రితం నారాయణ హాస్పిటల్‌లో మగ బిడ్డ జన్మించాడు. "నారాయణ మాతృ సేవా పథకం" ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ఉచిత చికిత్సలందించి, అనంతరం తల్లీ బిడ్డలను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయడం జరిగింది. మూడు నెలలు తరువాత ఆ బాబుకు తల పెరగడం గుర్తించారు. తల మామూలు పరిమాణం కంటే మూడు రెట్లు అధికంగా పెరిగి చూసేందుకు భయానకంగా ఉండడంతోపాటు, చూపు మందగించడం, పాలు త్రాగకపోవుట, విపరీతమైన ఏడుపుతో ఇబ్బంది పడుతుండటంతో ఆ దంపతులు తీవ్రమైన భయాందోళనలతో తిరిగి నారాయణ హాస్పిటల్ చిన్న పిల్లల అత్యవసర చికిత్స విభాగంలోని డా॥ గోకుల్ కృష్ణన్‌ను కలిశారు.

ఆ బిడ్డను పరీక్షించి తలలో విపరీతమైన నీరు చేరుటవలన తల పెరిగిందని, దానిని హైడ్రోసెఫలస్ వ్యాధిగా నిర్ధారించారు. వెంటనే నారాయణ హాస్పిటల్‌లోని ఎండోస్కోపి న్యూరోసర్జన్ డా॥ జి. విద్యాసాగర్‌కు పరిస్థితి వివరించారు.

డాక్టరు విద్యాసాగర్ అవసరమైన పరీక్షలు నిర్వహించి హైడ్రోసెఫలస్ వ్యాధికి మామూలుగా వి.పి షంట్ (అనగా తల నుండి పొట్టలోకి ట్యూబ్ వేయుట) శస్త్రచికిత్స విధానం గురించి వివరించి, దీని వలన బాబుకి తాత్కాలిక ఉపశమనం ఉంటుందని మరల ట్యూబ్ మార్చుకొనుట, ఇన్‌ఫెక్షన్ రావడం వంటి ఇతర సమస్యలు ఉన్నాయని, దీనికంటే మెరుగైన అధునాతన పద్ధతి అయిన, దేశంలో అతి కొద్ది నగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే ఎండోస్కోపిక్ థర్డ్ వెంట్రిక్యులాస్టమి ద్వారా చికిత్స చేస్తే మంచి ఫలితం ఉంటుందని, ఏ ఇతర సమస్యలు ఉండవని తల్లిదండ్రులకు సూచించడంతో వారు అందుకు అంగీకరించారు. పై పద్ధతి ద్వారా వెంటనే శిశువుకు ఆపరేషన్ ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేశారు.

శస్త్రచికిత్స అనంతరం బేబి ఆఫ్ భార్గవి కేవలం 4 రోజుల వ్యవధిలో తల సాధారణ స్థితికి రావడం ఈ చికిత్సా విధానం యొక్క ప్రత్యేకత. వి.పి **షంట్ పద్ధతి** ద్వారా కొన్ని వారాల అనంతరం సాధారణ స్థితికి చేరుకుంటుంది. తక్కువ సమయంలో సాధారణ స్థితికి రావడం వలన ఎలాంటి ఇతర సైడ్ ఎఫెక్ట్స్ కు అవకాశం ఉండదు.

ఈ అధునాతన పద్ధతులను డా॥ జి. విద్యాసాగర్ గారు జర్మనీ, ఫ్రాన్స్ దేశాలకు వెళ్ళి అక్కడ శిక్షణ పొంది గత పది సంవత్సరాలుగా అనేక వేల ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. భారత దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలలో అతి కొద్ది మంది మాత్రమే ఈ పద్ధతులలో చేస్తున్నారని, దీనికి సుమారుగా 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని, కానీ ఈ బాబుకి నారాయణ హాస్పిటల్‌లో డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకం ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ పద్ధతిలో అన్ని రకములైన బ్రెయిన్, స్పైన్ ఆపరేషన్‌లు కేవలం 2సె.మీ గాటుతో చేయవచ్చునని, నొప్పి, ఇతర కాంప్లికేషన్స్ చాలా తక్కువని డా॥ జి. విద్యాసాగర్ తెలిపారు.

ఆపరేషన్ అనంతరం సాధారణ స్థితికి చేరుకున్న తమ బిడ్డను చూసి ఆ దంపతుల ఆనందానికి అవధుల్లేవు. తమ బిడ్డకు నారాయణ హాస్పిటల్ వారు పునర్జన్మను ప్రసాదించారని, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, డా॥ విద్యాసాగర్ గారికి, డా॥ గోకుల్ కృష్ణన్ గారికి, ఇతర వైద్యులకు జీవితాంతం ఋణపడి ఉంటామని భార్గవి, వెంకటేశ్వర్లు దంపతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్, సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్, చిన్న పిల్లల అత్యవసర వైద్య చికిత్సా నిపుణులు డా॥ గోకుల్ కృష్ణన్, ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఎముకకు చికిత్స... తొలగిన వినికిడి సమస్య

పద్మ(50) అనే మహిళ గత మూడు నెలలుగా కుడి చెవిలో వినికిడి తగ్గడం, మూతపడినట్లు (బ్లాకింగ్) సమస్యతో బాధపడుతుండేది. ఈ సమస్య క్రమంగా ఎక్కువ అవడంతో చెవినొప్పి కూడా ఎక్కువ అవడంతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ జి. రమేష్ బాబు గారిని సంప్రదించింది.







డాక్టరు గారు చెవిని OTO-MICRO SCOPE ద్వారా పరిశీలించి, వినికిడి పరీక్ష PURE-TONE AUDIOMETRY, CT-SCAN పరీక్షల ద్వారా చెవిలో ఎముక పెరుగుదల EXOSTEOSIS అనే అరుదైన జబ్బుగా గుర్తించారు. ఆపరేషన్ అవసరమని రోగి కుటుంబ సభ్యులకు తెలిపారు. అందుకు వారు అంగీకరించారు.

అత్యంత అధునాతన పద్ధతి LEICA OTO-MICRO SCOPE ద్వారా ఎముకను పూర్తిగా తొలగించడమే కాకుండా అది మరల పెరిగేందుకు కారణమయిన పొర (MEMBRANE) కూడా విజయవంతంగా తొలగించారు. ఆపరేషన్ అనంతరం డా॥ జి. రమేష్ బాబు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లో అత్యంత అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నందున ఖచ్చితమైన వ్యాధినిర్ధారణ చేసి మెరుగైన చికిత్సను అతితక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని తెలిపారు.

నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లో ఎటువంటి వ్యాధినైనా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేసేందుకు అవసరమైన అన్ని అత్యాధునిక పరికరాలు, ఆధునిక పద్ధతుల ద్వారా మెరుగైన వైద్య సేవలందించే డాక్టర్ల బృందం, అంకిత భావంతో సేవలందించే సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది ఉన్నందున క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా చేస్తున్నామని తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన డా॥ రమేష్ బాబు బృందాన్ని అభినందించారు.



డా॥ రమేష్ బాబు
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు మరియు గొంతు
వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్

### చాలా సంతోషంగా ఉంది - పద్మ

గత కొంత కాలంగా ఎన్నో చోట్ల సంప్రదించినా సమస్య అలానే ఉండేది. ఈ నేపథ్యంలో నారాయణ హాస్పిటల్‌లోని ఈ.ఎన్.టి. విభాగ నిపుణులు ఆపరేషన్ ద్వారా నా చెవి సమస్యకు పరిష్కారం చూపారారు. ఇప్పుడు అందరిలాగే నాకూ వినబడుతుంది. చెవిలోపలి భాగంలో ఎలాంటి నొప్పిలేదు అంటూ డాక్టర్లకు కృతజ్ఞత తెలియజేశారు.

తెలుసుకుందాం..!


# ముందుగానే గుర్తించండి ప్రొస్టేట్ తీవ్రతను తగ్గించండి



డా॥ వేదమూర్తి రెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
యూరాలజీ నిపుణులు
నారాయణ హాస్పిటల్



డా॥ విజయ్ భాస్కర్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్
యూరాలజీ నిపుణులు
నారాయణ హాస్పిటల్



What is prostate?

మధ్య వయసు దాటిన పురుషుల్లో సాధారణంగా ప్రొస్టేట్ గ్రంధి పరిమాణం పెరుగుతుంది దీన్నే ప్రాణాపాయరహిత ప్రొస్టేట్ గ్రంధి పెరుగుదల (బిపిహెచ్-బినైన్ ప్రొస్టేటిక్ హైపర్‌ప్లాసియా) అంటారు. సాధారణంగా ఇది 50 సంవత్సరాల వయసులో ప్రారంభమవుతుంది. ఈ పరిస్థితి క్యాన్సర్ కాదు. ఇది మూత్రాశయానికి చుట్టుకుని ఉండడం వల్ల బిపిహెచ్ మూత్ర విసర్జనకు ఆటంకం కలిగిస్తుంది. బిపిహెచ్ ప్రొస్టేట్ గ్రంధి క్యాన్సర్ లక్షణ రహితంగా వృద్ధి చెందుతుంది. ఈ వృద్ధి మూత్రనాళాన్ని (శరీరం నుండి మూత్రాన్ని బయటకు పంపించేది) ముడుచుకుపోయేలా చేయడం వల్ల మూత్రాశయం ఖాళీ కావడాన్ని జటిలం చేస్తుంది. ఇంట్లో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే, మూత్రసంబంధిత ఇబ్బందులున్నా కూడా ఈ పరీక్షలు చేయించుకోవాలి.

మూత్రాశయం దిగువన ప్రొస్టేట్ గ్రంధి ఉంటుంది. పురుషులకు మాత్రమే ఉండే గ్రంధి ఇది. ఇది ఉత్పత్తి చేసే ఒక విధమైన ద్రవం వీర్యకణాలను రక్షిస్తుంది. పురుషాంగం నుంచి మూత్రాన్ని, వీర్యాన్ని బయటకు తీసుకెళ్లే మూత్ర మార్గం వెలుపలి భాగాన్ని చుదుతూ ఉంటుంది. ఈ గ్రంధి దీనిలో ఉండే నరాలు అంగస్తంభనలో పాలుపంచుకుంటాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌కు గురైతే క్యాన్సర్ కణాలు గ్రంధి అవతలి భాగాలకు కూడా విస్తరిస్తాయి. నెమ్మదిగా పెరుగుతుంది. ఎలాంటి వ్యాప్తి లేదా లక్షణాలు కనిపించవు. పెద్ద వృద్ధాప్యంలో, ఇతర వ్యాధుల కారణంగా మరణించిన వారిలో ఎంతో మందికి ప్రొస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు తదనంతరం నిర్వహించిన శవపరీక్షల్లో వెల్లడైంది. కొన్ని రకాల ప్రొస్టేట్ క్యాన్సర్‌లు మాత్రం వేగంగా వృద్ధి చెందడంతోపాటు వేగంగా విస్తరిస్తాయి. 50 ఏళ్ల పైబడిన పురుషులకు ఎక్కువగా ఈ ప్రొస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.

### లక్షణాలు కనిపించవు :

క్యాన్సర్ ఉన్న వారికి తొలిదశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. చాలా వరకు ఈ క్యాన్సర్‌లు రొటీన్‌గా నిర్వహించే మలాశయ పరీక్షల సందర్భంగానే వెల్లడవుతాయి. వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత, మూత్ర విసర్జన ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఆ సమయంలో బాగా బాధగా ఉండవచ్చు. వెన్ను లేదా వృక్కనాళి (మూత్రనాళం మొదలు) లేదా కటివలయం (పొత్తి కడుపు ప్రాంతం) లో నొప్పిగా ఉండవచ్చు. మూత్రం అనిశ్చితంగా, ఆగి ఆగి సన్నగా రావడం, మూత్రం తొందరగా రావడం, కారటం లేదా బొట్టు బొట్టుగా పడటం, అత్యంత తరచుగా మూత్ర విసర్జన, ప్రత్యేకించి రాత్రి వేళ మూత్ర విసర్జన సమయంలో మంటగా/నొప్పిగా ఉండటం అత్యవసరంగా రావటం, మూత్రవిసర్జనను ఆపుకోలేకపోయే అనుభూతి, మూత్ర విసర్జనను ప్రారంభించడానికి కష్టపడటం లేదా ఒత్తిడికి గురికావడం వంటి లక్షణాలుంటాయి.

### వంశపారంపర్యంగా :

ప్రొస్టేట్ క్యాన్సర్ రావడానికి కారణాలేంటో ఇప్పటికీ పూర్తిగా తెలియనప్పటికీ, వ్యాధి వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రమాద కారకాలను కొన్నింటిని పరిశోధకులు గుర్తించారు. ప్రొస్టేట్ క్యాన్సర్ కొన్ని కుటుంబాల్లో వంశపారంపర్యంగా వచ్చే అవకాశముంది. కుటుంబంలో ఓ వ్యక్తి తండ్రి లేదా సోదరునికి ప్రొస్టేట్ క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని వారికి వ్యాధి వచ్చేందుకు సాధారణ వ్యక్తులతో పోలిస్తే రెట్టింపు అవకాశాలుంటాయి. కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకునే పురుషులు ఈ వ్యాధికి గురయ్యే అవకాశాలు ఎక్కువ. శరీరంలో కొవ్వు ఎక్కువ ఉండటం కన్నా కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు, పాల ఉత్పత్తులు అధికంగా తినడం, జీవనశైలి వలన మరింత క్యాన్సర్ బారినపడేందుకు ప్రధాన కారణం. కాల్షియం అధికంగా ఉండే ఫ్రక్టోస్ (ఫ్రూట్ షుగర్) తక్కువగా ఉండే ఆహారపదార్థాలు ప్రొస్టేట్ క్యాన్సర్




ప్రొస్టేట్ క్యాన్సర్, Prostate Cancer
Courtesy with http www.topnews.in

వచ్చే అవకాశాలను అధికం చేస్తాయి. అలాగే వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్న వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశాలు అధికంగా ఉండవచ్చు. 35 ఏళ్ల లోపు వేసక్టమీ చేయించుకున్న వారిలో ఈ వ్యాధికి గురయ్యే ముప్పు అవకాశాలు అధికంగా ఉంటాయి.

### కారణాలేంటి ?

ప్రొస్టేట్ క్యాన్సర్ రావడానికి అసలు కారణాలు ఏంటో నేటికి నిర్దిష్టంగా తెలియవు. ముప్పును పెంచే కొన్ని కారకాలను మాత్రం పరిశోధకులు గుర్తించారు. కణాలు చేసే పనులన్నింటికీ అవసరమైన ఆదేశాలను కలిగి ఉండే లేదా తీసుకెళ్లే రసాయనమే డిఎన్ఏ. కణ విభజనను మందగింపజేసే లేదా నిర్దేశిత సమయంలో కణాలు నశించిపోయేలా చేసే జన్యువులను ట్యూమర్ సప్రెసర్ జన్యువులని అంటారు. డిఎన్ఏ మ్యుటేషన్ (ఉత్పరివర్తనం లేదా జన్యుపరమైన లోపాలు) వల్ల అంకోజీన్స్ పనిచేయడం లేదా ట్యూమర్ సప్రెసర్ జన్యువులు పనిచేయకపోవడం జరగవచ్చు. ఈ విధమైన డిఎన్ఏ జన్యులోపాలను కొంతమంది వారసత్వంగా పొందడం గమనార్హం. ఇలా వారసత్వంగా వచ్చిన కొన్ని జన్యువుల్లోని డిఎన్ఏ మార్పులు, ప్రొస్టేట్ క్యాన్సర్ వృద్ధి చెందేలా చేస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ప్రొస్టేట్ క్యాన్సర్‌లలో దాదాపు 10 శాతం మేరకు ఇలా జన్యుపరమైన మార్పుల వల్ల చోటుచేసుకునేవేనని భావిస్తున్నారు. ప్రొస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన డిఎన్ఏ ఉత్పరివర్తనాలు (జన్యులోపాల్లాంటివి) వారసత్వంగా రావడానికి మించి, మనిషి జీవిత కాలంలోనే ఎక్కువగా వృద్ధి చెందుతాయి.

### రోగ నిర్ధారణ పరీక్షలు :

మూత్ర విసర్జన చేయడాన్ని పరీక్షించడం లాంటి ఇతర పరీక్షలు దీన్ని ఒక ఎలక్ట్రానిక్ మీటర్‌ను ఉపయోగించి చేస్తారు. మూత్ర విసర్జన వేగం తగ్గితే అది బిపిహెచ్ అని నిర్ధారించుకోవచ్చు. మూత్రాశయం ఎంత బాగా ఖాళీ అవుతుందో నిర్ధారణకు 'పోస్ట్‌వాయిడ్ రెసిడ్యుయల్' అనే పరీక్ష చేస్తారు. నలభై నుంచి యాభై ఏళ్ల పైబడిన వాళ్లు ప్రతి సంవత్సరం సెరమ్ ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటిజైన్ పరీక్ష చేయించుకోవాలి. ఇంట్లో ఎవరికైనా ఈ వ్యాధి ఉన్నా, మూత్ర సంబంధిత వ్యాధులు ఉన్నా కూడా చేయించుకోవాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరగడానికి ముందే 31 శాతం మంది ప్రొస్టేట్ గ్రంధి సమీపంలోని కణజాలాల్లో క్యాన్సర్ వ్యాప్తి చెంది ఉంటుంది. ప్రొస్టేట్ గ్రంధి నరాలకు సమీపంలోని నరాలకు చికిత్స చేయడం లేదా వాటిని తొలగించడం వలన నపుంసకత్వం, అంగస్తంభన సమస్యలకు దారి తీయవచ్చు. తొలిదశలోనే ప్రొస్టేట్ గ్రంధి క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స చేయడమనేది కొంతమంది అయుర్దాయాన్ని పెంచినప్పటికీ, మరెంతోమంది ఆయుర్దాయంపై ఎలాంటి ప్రభావాన్ని కలిగించలేకపోయింది.

### చికిత్స విధానాలు :

శస్త్ర చికిత్స చేయకుండా ప్రొస్టేట్ పరిమాణాన్ని తగ్గించడంలో మందులు ఉపకరిస్తాయి. ఇవి ఈ విధంగా పనిచేస్తాయి. మూత్రాశయంపై ఒత్తిడి తగ్గించడం ద్వారా ప్రొస్టేట్ వృద్ధిని ప్రోత్సహించే హార్మోన్లను అడ్డుకోవడం ద్వారా మూత్ర విసర్జన తీవ్రతను ఉపశమింప చేయడం జరుగుతుంది.

### శస్త్రచికిత్సలు...లేజర్ ప్రొస్టేట్ రిమూవల్ :

ఇది లైటుతో కూడిన టెలిస్కోపును చొప్పించడం. దీని ద్వారా ప్రొస్టేట్‌ను చూడవొచ్చు. ఇందులో శస్త్రచికిత్స ఉపకరణాలను పంపించడం ద్వారా ప్రొస్టేట్ కణజాలాన్ని తొలగిస్తారు.

### టియుఆర్‌పి :

ఇది ట్రాన్స్ యురిథ్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రొస్టేట్. మూత్రాశయం బ్లాడర్‌ను అడ్డుకునే టిష్యును తొలగిస్తారు.

### ఓపెన్ ప్రొస్టేట్ రిమూవల్ :

అధిక టిష్యును తొలగించడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### థర్మల్ థెరపి :

అధిక కణజాలాన్ని కుంచించుకుపోయేలా చేయడానికి వేడిని ఉపయోగిస్తారు.

లోకలైజ్డ్ క్యాన్సర్ అంటే ప్రొస్టేట్ క్యాన్సర్ బయటికి లోపలే ఉంటే రాడికల్ ప్రొస్టేక్టమీ అనే శస్త్రచికిత్స ద్వారా ప్రొస్టేట్‌ను తొలగిస్తారు. 90 నుంచి 95 శాతం శస్త్రచికిత్సలు విజయవంతమవు తున్నాయి. ఒక్కోసారి ఈ క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలు ఎముకలు, లింఫ్ నోడ్లు, ఊపిరి తిత్తులకు వ్యాపిస్తుంది. ప్రస్తుతం (ఐఎంఆర్‌టీ రేడియేషన్ థెరపీ అందుబాటులో ఉంది. ప్రొస్టేట్‌లో చిన్న సూది నుంచి దీని ద్వారా రేడియేషన్ కిరణాలను పంపిస్తే ప్రొస్టేట్ క్యాన్సర్ కణాలు కాలిపోతాయి. ప్రొస్టేట్ క్యాన్సర్ మధ్యస్థంగా ఉంటే చికిత్స సులభమవుతుంది. తీవ్రంగా ఉంటే సర్జరీయే కాకుండా హార్మోన్ థెరపీ, ఇంజక్షన్లతో చికిత్స అవసరం.



# మనస్సాక్షిగా చెపుతున్నా...!!

## నాకు బ్రతుకునిచ్చిన దేవుళ్ళు నారాయణలో కొలువైవున్న డాక్టర్లు

స్పందన...

వైద్యనారాయణ పాఠకులకు నమస్కారములు నా లాంటి మరి కొందరి అవగాహనకోసం నేను ఎదురుకొన్న అనుభవాలు ఈ శీర్షిక ద్వారా మీ కోసం.

నా పేరు హైమావతి (35) నెల్లూరు జిల్లాలోని దొరవారి సత్రం మండల పరిధిలో గల తనేలి గ్రామం మాది. చిన్న కుటుంబం... నా భర్త వ్యవసాయ కూలీ... నేను గృహిణిగా ఇంట్లోనే వుంటూ నా ఇద్దరి కుమార్తెలను చదివించు కుంటున్నాను. అయితే గత కొద్ది సంవత్సరాలుగా నా మెడ భాగాన కొంత వాపుతో పాటు దురద మొదలైంది. సాధారణంగా దానిని పట్టించుకోలేదు. స్వతహాగా నేను హాస్పిటల్ అన్నా, ఇంజక్షన్ అన్నా చాలా బయపడేదాన్ని... చుట్టు ప్రక్కలవారు, కుటుంబ సభ్యులు కూడా ఒక సారి హాస్పిటల్‌కు వెళ్ళి రావచ్చుకదా అన్నారు. ముఖ్యంగా మా పాప పట్టుబట్టి మరీ పంపింది. నెల్లూరు లోని పేరెన్నికగన్న హాస్పిటల్‌లో సంప్రదించాను అన్ని పరీక్షలు చేసారు. చివరగా మెడ భాగంలో ఒక గడ్డలా ఏర్పడి వుంది అని తొలగించాలంటే ఖరీదుతో కూడుకున్నదని మా వద్ద సంబంధిత పరికరాలు మరియు వైద్యులు అందుబాటులో లేరు.. చెన్నైలో వైద్యులను సంప్రదించమని సూచిస్తూ పరీక్షలకంటూ పది వేలు వసూలు చేశారు. ఈ సంఘటనతో మా కుటుంబంలో ఆందోళన మొదలైంది. శరీరంలో ఏర్పడే పలురకాల గడ్డలను శస్త్రచికిత్సలతో నివారించగల వైద్య నిపుణులు బెంగుళూరు నుండి తిరుపతికి విజిటింగ్ డాక్టర్‌గా వస్తున్నారని తెలియగానే మెరుగైన చికిత్సలంటూ నా భర్త ప్రోద్భలంతో తిరుపతిలోని హాస్పిటల్‌కు వెళ్ళాను. అక్కడా పరీక్షలు నిర్వహించారు. ఇతర సమస్యలు ఏమీ లేవు మెడభాగంలో గడ్డ వున్నది. ఇప్పుడైనా, తరువాతైనా దాన్ని తొలగించుకుంటే మంచిది కానీ భయాప్సి అనే పరీక్ష నిర్వహించాలని అందులో పాజిటివ్ రిపోర్టులు వస్తే క్యాన్సర్ కావచ్చని తెలుపడంతో మా కుటుంబంలో నూన్యత ఏర్పడింది. కుటుంబ సభ్యుల మౌనరోధనలు నన్ను మరింత కలచి వేశాయి. క్యాన్సర్ మహమ్మారీ అంటే అసలు నివారణ ఉందా... వున్నా మనం ఆ హాస్పిటల్స్ చుట్టూ తిరగగల... అంత ఖర్చు భరించే స్తోమత మనకెక్కడిది... ఒకవేళ అప్పులు చేసి ఆపరేషన్ జరిగినా నేను మామూలు స్థాయికి రాగలనా... నా భర్త, బిడ్డల పరిస్థితిని ఆలోచించి ఒక రకమైన డిప్రెషన్‌లోకివెళ్ళి రెండు మూడు సార్లు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాను. సకాలంలో నా కుటుంబసభ్యులు నన్ను రక్షించారు.

ఈ సంఘటనతో కలత చెందిన నా భర్త రమణయ్యకు పరిచయ స్తుడైన ఆకుతోట రమేష్‌కు పరిస్థితి వివరించగా వెంటనే ఆయన పెంచలకోన దేవస్థానం చైర్మన్ తానంకి నానాజీకి విషయం చెప్పారు. వారు స్పందిస్తూ నారాయణ హాస్పి టల్‌లో కలుద్దాం రండి అంటూ స్వయంగా తన వాహనంలో నన్ను తీసుకొని వచ్చి ఎ.జి.యం. సి.హెచ్. భాస్కర్ రెడ్డి గారికి పూర్తి సమాచారం చెప్పారు. వారు వెంటనే నాతో మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగింది పూర్తిగా వదిలివేయండి. మీరు చెప్పినదాన్ని బట్టి మీకు సాధారణ గడ్డలాగానే వుంది బయ పడాల్సిన పనిలేదు. ముందు మీరు ధైర్యంగా వుంటేనే చికిత్సానంతరం త్వరగా కోలుకుంటారని అంటూ ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ మరియు మెడికల్ సూపరిన్‌టెం డెంట్ అయిన డా॥ శ్రీరాం సతీష్ వద్దకు తీసుకెళ్ళగా పరీక్షలు నిర్వహించి సమస్యతీవ్రమైనది కాదు చిన్న శస్త్రచికిత్స ద్వారా "గడ్డ" ను పూర్తిగా తొలగిస్తాము ఎటువంటి చార్జీలు వుండవు ప్రశాంతంగా వుండండి అంటూ నాలో పూర్తి మనోధైర్యం నింపి ఆపరేషన్ ద్వారా గడ్డను తలగించి నాకు ప్రాణ భిక్ష పెట్టారు. ముగుస్తుందనుకున్న నా జీవితాన్ని వారి వైద్య సేవలద్వారా మళ్ళీ చిగురింపచేశారు. మా కుటుంబంలో మళ్ళీ వెలుగు దీపాన్ని వెలిగించారు. ఎప్పటికప్పుడు నా ఆరోగ్య విషయాలను తెలుసుకుం టూ మా కుటుంబ సభ్యులలో ధైర్యాన్ని నింపిన చెంగాలమ్మ తల్లి దేవస్థాన ఛైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేసు కుంటున్నాము. ఇది హాస్పిట ల్‌గా కాకుండా మంచి దేవాలయం గా / చికిత్సాలయంగా నిలుస్తుందని మనస్ఫూర్తి గా చెబుతున్నా. దేవుళ్ళ లాంటి డాక్టర్ల ఆధ్వర్యంలో పరిశు భ్రత పాటించే వార్డు సిబ్బంది, నాణ్యమైన సేవలందించే నర్సులు, రోగులకు ఉచిత భోజనం ఇన్ని సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్న నారాయణ హాస్పిటల్ నిజంగా ఒక దేవాలయం లాంటిది అనడంలో అతిశయోక్తి లేదు.

- హైమావతమ్మ
తనేలి గ్రామం
సెల్ : 9441645438

## ప్రశ్న - సమాధానం

### పదిలమైన కంటికి పది నిమిషాలు -

"సర్వేంద్రియానాం నయనం ప్రదానం.. అవును నిజమే కదా..! సరిగా కనిపిస్తేనే కదా ఏపనైనా చక్కబెద్తాం.. లేదంటే అదోగతే.. అందుకే కంటి చూపును ఎలా కాపాడుకోవాలనే దానిపై నెలకొన్న అనేక రకముల అపోహాలు తీర్చుకుంటూ నిజాలు తెలుసుకుందాం..."



డా॥ సి. కుమార్ అమృత్
కంటి వైద్య నిపుణులు
నారాయణ హాస్పిటల్



**ప్రశ్న : శుక్లం అంటే ఏమిటి ?**

జవాబు : మన కన్ను ఓ కెమెరాలంటిది అమోఘమైన నిర్మాణం, మన కనుగుడ్డు మీద ఉండే తెల్లటి పొర కార్నియా పొర, దాని వెనక ఉండే సహజ కటకం. ఈ రెండూ బయటి నుంచి వచ్చే కాంతి కిరణాలు ఖచ్చితంగా లోపలి రెటీనా పొర మీద కేంద్రీకృతమయ్యేలా చేస్తాయి. తెరలాంటి ఆ రెటీనా పొర ఆ కిరణ బింబాన్ని విద్యుత్ ప్రేరణలుగా మార్చి మెదడుకు పంపిస్తుంది. దీంతో మనకు కళ్ల ముందరి దృశ్యం కనిపిస్తుంది. ఈ ప్రక్రియ మొత్తం సజావుగా సాగుతుండటానికి కంటిలోని సహజమైన కటకం చాలా కీలకం. ఎప్పుడూ లేత ముంజిలా బయటి నుంచి వచ్చే కిరణాలు సరిగ్గా రెటీనా మీద పడేలా చాలా పారదర్శకంగా ఉండే ఈ కటకం వయసుతోపాటు లేదా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో బాగా ముదిరిపోయి కొబ్బరి ముక్కలా తయారైపోతుంది. ఇదే శుక్లం. దీని గుండా లోపలికి కాంతి కిరణాలు ప్రసరించవు దీంతో చూపు మందగిస్తుంది.

**ప్రశ్న : శుక్లం సమస్య ఎందుకు వస్తుంది ?**

జవాబు : వయస్సుతోపాటు సహజంగా రావచ్చు, అతినీల లోహిత కిరణాలు ఎక్కువగా సోకినపుడు, సహజ కటకానికి దెబ్బలు వంటివి తగిలినపుడు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నపుడు, స్టిరాయిడ్ల వంటి మందులు ఎక్కువగా వాడినపుడు సహజ కటకం దళసరిగా తయారై శుక్లం ఏర్పడవచ్చు. సాధారణంగా 50-55 ఏళ్ల తర్వాత వచ్చే శుక్లాలకు ఒకటి కంటే ఎక్కువ కారణాలే ఉంటాయి. పిల్లల్లో కూడా శుక్లాలు ఏర్పడవచ్చు కానీ దీనికి చాలా వరకూ జన్యుపరమైన, వంశపారంపర్యమైన అంశాలే కారణం.

**ప్రశ్న : శుక్లం ఏర్పడే ముందు ఎటువంటి లక్షణాలు కనిపిస్తాయి.**

జవాబు : చూపు మందగించి మబ్బుగా తయారవటం, రంగుల మధ్య, తలాల మధ్య వ్యత్యాసం (కాంట్రాస్ట్) సరిగా తెలియదు. ఒక కాంతి రెండు మూడుగా కనబడవచ్చు, మిరుమిట్లు గొలిపే కాంతిలో చూపు కష్టం కావచ్చు. కటకం మధ్యభాగం శుక్లంలా మారటం వలన కొన్నిసార్లు తీవ్రమైన వెలుతురులోకి వెళ్లినపుడు కొద్దిసేపు ఒక్కసారిగా చూపు మొత్తం కనబడకుండా పోవచ్చు, దీనివలన డ్రైవర్ల వంటి వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు.

**ప్రశ్న : మందులతో శుక్లాన్ని నయం చేసుకోవచ్చా.**

జవాబు : వాస్తవానికి శుక్లాలను కరిగించే ప్రామాణికమైన మందులేం లేవు. దీనికి ఆపరేషన్ ఒక్కటే ఉత్తమ మార్గం. కొందరు యాంటీ క్యాటరాక్ట్ చుక్కలు వాడుతుంటారు గానీ వాటితో ఉపయోగం ఉన్నట్టు శాస్త్రీయమైన ఆధారాలేం లేవు, పైగా ఈ మందులు చాలా ఖరీదైనవి, వీటిని ఏళ్లతరబడి వాడినా ఏ ప్రయోజనమూ ఉండకపోవచ్చు, కాబట్టి పనిచేస్తాయో లేదో తెలీని ఈ మందులతో సమయాన్ని వృధా చేసుకునే కంటే ఆపరేషన్ చేయించుకోవడం ఉత్తమం.

**ప్రశ్న : శుక్లానికి ఆపరేషన్ ఎప్పుడు మంచిది.**

జవాబు : శుక్లం ముదిరే వరకూ వేచి ఉండాలన్నది ఒకప్పటి, పాతకాలపు ధోరణి. 15-20 ఏళ్ల క్రితం శుక్లాల ఆపరేషన్ చాలా నాటుగా చేసేవాళ్లు అందువలన కొన్ని దుష్పరిణామాలు వచ్చేవి. కానీ ఇపుడు అత్యాధునికమైన సర్జరీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో అల్ట్రాసౌండ్ తరంగాలతో 'ఫెకోఎమల్సిఫికేషన్' పద్ధతిలో శుక్లాన్ని తొలగిస్తూ దాని స్థానంలో లోపల కృత్రిమ కటకం (ఇంట్రా అక్యులర్ లెన్స్ - ఐఓఎల్) అమర్చటమన్నది చాలా ప్రామాణికమైన అద్భుతమైన విధానమని చెప్పవచ్చు. ఇది చాలా సురక్షితమైన, చక్కటి చూపునిచ్చే పద్ధతి. కాబట్టి ప్రస్తుత రోజుల్లో శుక్లాలు ముదిరే వరకూ వేచిచూడాల్సిన పని లేదు. శుక్లాల కారణంగా రోగి దైనందిన జీవితం ఇబ్బందికరంగా తయారవుతుంటే అప్పుడే సర్జరీ చేయించుకోవచ్చు. తొలిదశలో కూడా చేయించుకోవచ్చు.

## వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ హెచ్.జి. రేవనశిద్దప్ప |
| స్వస్థలం | : | బెంగుళూరు, కర్నాటక |
| ఎంబీబీఎస్ | : | బెంగుళూరు యూనివర్శిటీ, బెంగుళూరు (1975) |
| డి.జి.ఓ | : | కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1982) |
| ఎం.డి | : | మైసూర్ యూనివర్శిటి, మైసూరు. (1983) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్‌గా మొత్తం 34 సంవత్సరములు |
| ప్రస్తుతం | : | ప్రొఫెసర్‌గా నారాయణ హాస్పిటల్ నెల్లూరులో. |
| ప్రచురణ | : | పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో అనేక పత్రాల సమర్పణ |
| ఎగ్జామినర్ | : | తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలోని వివిధ విశ్వవిద్యాలయాలు |
| సభ్యత్వం | : | IMA, API, RSSDI.లలో జీవితకాల సభ్యులు. |
| నినాదం | : | "హెల్త్ ఫర్ ఆల్" |




## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

NAC వారిచే ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబోరేటరీలు

- పడకలు : 1,440
- ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
- ప్రత్యేక విభాగాలు : 25
- అపరేషన్ థియేటర్లు : 23
- బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
- ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్,
- స్పెషల్, డీలక్స్ రూములు

### సంప్రదించవలసిన అధికారులు

- డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
- డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
- డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
- డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
- డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
- సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

ఎంతో మంది
నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటిసారి
తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు
పూయిస్తున్న చిన్నారులు...



అందరి ఇంట
ఆనందాలమూట,
అందరినోట
ఒకే మాట...

నారాయణ మాతృసేవా పథకం

అమ్మతనానికి కమ్మనైన పథకం

పూర్తి వివరములకు సంప్రదించండి
Cell : 9490166055